రుణాల పంపిణీలో లక్ష్య సాధనకు కృషి చేయాలి

- బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ సంతోష్

బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 4: రుణాల పంపిణీలో బ్యాంకర్లు లక్ష్యసాధనకు కృషి చేయాలని, ముఖ్యంగా యువతకు రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లాలోని అన్ని బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రత్యేకించి పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు . గత జూన్, సెప్టెంబర్ త్రైమాసికంలో జిల్లా పని తీరును సమీక్షించారు. 2024-25 సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి గురించి బ్యాంకుల వారీగా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరి కొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉన్నాయన్నారు. క్రమం తప్పకుండా సమీక్షా జరుపుతూ వందశాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం వర్తింప జేసిన రుణమాఫీ ద్వారా అర్హులైన ప్రతి రైతు లబ్ధి పొందేలా చూడాలన్నారు. వ్యవసాయశాఖ తోపాటు ఇతర పశుసంవర్ధక, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, డీఆర్‌డీఏ తదితర శాఖలతో సమన్వయం చేసుకొని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలని సూచించారు. గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి కోర్సుల్లో అందిస్తున్న శిక్షణను విజయవంతంగా పూర్తిచేసుకున్న అర్హులైన అభ్యర్థులకు యూనిట్లస్థాపన కోసం బ్యాంకర్లు చొరవ చూపాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, డీఆర్‌డీఏ చిన్నఓబులేసు, డీపీవో రామ్మోహన్, రాంలాల్, నజీమ్ అలీ, లీడ్‌బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు, మెప్మా, డీఐసీ, కేవీఐసీ, ఆర్‌బీఐ, నాబార్డు లతోపాటు జిల్లాఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహం ధ్వంసం ఘటనలో ఇద్దరు అరెస్టు

సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాస్‌యాదవ్

కోడేరు డిసెంబర్ 4 : మండల కేంద్రంలో ఉమామహేశ్వర స్వామి ఆలయం సమీపంలోని వ్యవసాయ పొలంలో ఉన్న గణపతి విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనలో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు నాగర్‌కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాస్‌యాదవ్ వెల్లడించారు. బుధవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలకేంద్రంలో ఉమామహేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఉన్న గణపతి విగ్రహంలో గుప్త నిధులతో పాటు వజ్రాలు ఉన్నాయనే ఆశతో ధ్వంసం చేయడంతో నవంబరు నెలలో 26వచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేయగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన దండగులు చేసినట్లు ఇచ్చిన సమాచారం మేరకు ఎస్సై ఇతర సిబ్బందిని నిందితుల ఆచూకీ కోసం వెతకగా, ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు ఆయన వివరించారు. కొల్లాపూర్ మండలం సింగోటంలో వెలసిన లక్ష్మీనరసింహా స్వామి ఆలయాన్ని దర్శించుకునేందుకు కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు వస్తారని అందులో భాగంగానే కర్ణాటకకు చెందిన ఉస్సేన్ బాషా, మహబూబ్ పాషా ఇద్దరు కలిసి సింగోటం ఆలయం దర్శనం చేసుకున్న అనంతరం కోడేరుకు వచ్చి హోటల్ వద్ద టీ తాగుతున్నారు. ఈ క్రమంలో కోడేరు శివాలయం వద్ద ఉన్న గణపతి విగ్రహంలో వజ్రాలు గుప్తని ధులు ఉన్నాయనే సమాచారం అందుతున్నారని ఆ మేరకు కిందటి నెల నవంబర్15 నాడు ఉస్సేన్ బాషా, మహబూబ్‌పాషా ద్విచక్రవాహనంలో వచ్చి విగ్రహాన్ని ఎత్తుకెళ్లడానికి విఫలయత్నం చేశారన్నారు. తదనంతరం కిందటినెల 25, 26 రాత్రివేళల్లో విగ్రహాన్ని ధ్వంసంచేయడంతో అందులో ఏమి దొరకలేదన్నారు. వీరి చప్పుడుకు చుట్టుపక్కలవారు నిద్రలేచి కేకలు వేయడంతో దుండగులు పరారయ్యారన్నారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనలో ముగ్గురు వ్యక్తులను గుర్తించడం జరిగిందన్నారు. ముగ్గురిలో ఇద్దరిని అరెస్టు చేయగా ఉస్మాన్ అనేవ్యక్తి పరారీలో ఉన్నట్లు డీఎస్పీ వివరించారు. మిగతా నిందితుల్ని త్వరలో పట్టుకుంటామన్నారు.

నర్సరీల పరిశీలన

ఊర్కొండ, డిసెంబర్ 4 : మండలంలోని రాచాలపల్లి, తిమ్మన్నపల్లి, రేవల్లి గ్రామాల్లోని నర్సరీలను ఎంపీడీవో ఈసంకృష్ణయ్య బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బ్యాగ్‌ఫిల్లింగ్ పనులను మూడు రోజుల్లో పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో వారంతపు సమీక్షలో పాల్గొని డిసెంబర్ 7 నుంచి ప్రారంభం కానున్న సీఎంకప్‌లో పాల్గొనేందుకు క్రీడాకారులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆటగాళ్లకు సూచనలు చేశారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు కోటగిరి సాయిలీల భర్త కోటగిరి శ్రీను, వయస్సు: 27 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం. 19-105/1, అచ్చంపేట టౌన్, మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా అను వారు అచ్చంపే టౌన్ మరియు మండలంలో గల ఇంటి నెం.21-89/1, విస్తీర్ణం 64.00చ॥గ॥లు ఇందుకు సమానమగు 53.76 చ॥మీ॥లో నిల్మిత ప్రదేశం గ్రౌండ్ ఫ్లోర్ 230.00 చ॥ఫీ॥ ఆర్.సి.సి., 70.00చ॥ఫీ॥ ఎ.సి.సి. మరియు ఫస్ట్ ఫ్లోర్ 200.00చ॥ ఫీ॥ ఎ.సి. సి.గల ఇంటిని దాన సెటిల్మెంటు దస్తావేజు నెం. 2795/2024, తేది 06-09-2024 ద్వారా పొందినారు. అట్టి డాక్యుమెంటుకు సంబంధించిన రిజిస్టర్డ్ లింకు డాక్యుమెంట్లు నెం.2324/1992, తేది 21-12-1992 మరియు 828/1997, తేది 01-09-1997 గలవి తేది 10-11-2024 రోజున పెద్దకొత్తపల్లి నుండి కొల్లాపూర్ వెళ్ళుటకు పెద్దకొత్తపల్లి బస్‌స్టాప్‌లో వేచి ఉండగా బ్యాగుతో పాటు సదరు డాక్యుమెంట్లు పోయినవి. ఒకవేళ సదరు డాక్యుమెంట్లు అసలు దస్తావేజులు ఎవరైనా కలిగి ఉన్నచో ఈ ప్రచురణ తేది నుండి (7) రోజులలో ఈ బిగువ సంతకందారురాలిని సంప్రదించగలరు.

S. SHYAM PRASAD RAO, B.A., LL.M.
Advocate & Public Notary,
Nagarkurnool Town & Dist. Cell: 9440249872

ప్రకటన

తేది:04-12-2024

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయడమేమనగా, నా క్లయింట్ అయిన గుర్రం కేశవ్‌చంద్ర తండ్రి చంద్రమౌళి, నివాసము అచ్చంపేట టౌన్ గారి సూచన మేరకు ఈ క్రింది ప్రకటన జారీ చేయడమైనది. నా క్లయింట్‌కు అచ్చంపేట టౌన్ శివారులో ఈ క్రింద చూపబడిన షెడ్యూల్ ప్రకారం భూమి కలిగి అతని స్వాధీనం లోనే కలదు. ఇట్టి భూమి పై ఇతరులకు ఎలాంటి హక్కు లేదు. కాని కొందరు వ్యక్తులు దురుద్దేశ పూర్వకంగా సదరు ఆస్తిని కాజేయాలనే ఉద్దేశంతో తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టించి ఇతరులకు అమ్ముటకు ప్రయత్నిస్తున్నారని నా క్లయింట్‌కు రూడీగా తెలియజేయవచ్చినది. ఇట్టి ఆస్తి పై గౌరవనీయ జిల్లా జడ్జ్ నాగర్‌కర్నూల్ గారి కోర్టులో I.A. No. 217 of 2024 in OS. No. 12 of 2024 ప్రకారం ఇంజక్షన్ ఆర్డర్ కూడా పొందియున్నాడు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరైన లావాదేవీలు జరిపినచో అవి చెల్లనేరవు మరియు అట్టి వ్యక్తులకు ఎలాంటి హక్కు సంక్రమించదు. కావున తగు సమాచార నిమిత్తం ఈ ప్రకటన జారీ చేయడమైనది.

ఆస్తి షెడ్యూల్: Sy.No.311A4/3 ధరణీ ప్రకారముగా Sy.No.311A4/2 వ్యవసాయేతర భూమి ప్రకారంగా విస్తీర్ణం 0.07 Gts. **ఈ క్రింది హద్దులు కలవి: తూర్పు:** బాలస్వామి ప్లాట్లు, **పడమర:** 15 ఫీట్ల రోడ్డు, **ఉత్తరం:** 60 ఫీట్ల రోడ్డు **దక్షిణము:** యం.రామస్వామి మిగిలిన భూమి.

వి. రాధాకృష్ణ, అడ్వకేట్
ఇం.నెం.15-30/5, మున్సిపాల్ ఆఫీస్ దగ్గర,
నాగర్ కర్నూల్. సెల్: 9440454668

జాతీయ పోటీలకు నల్లమల యువకుడి ఎంపిక

బాబునాయక్

అచ్చంపేట రూరల్, డిసెంబర్ 4 : మండలంలోని దేవులతండాకు చెందిన బాబునాయక్ నల్లమల యువకుడు బాల్‌బాడ్మింటన్ జాతీయ పోటీలకు ఎంపికైనట్లు తెలంగాణ బాల్ బాడ్మింటన్ ప్రధాన కార్యదర్శి రమణ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8వ ఫెడరేషన్‌కప్ బాల్‌బ్యాండ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలు డిసెంబర్ 6 నుంచి 8వరకు కర్ణాటకలోని కొడుగు జిల్లా కుశాల్ నగర్‌లో జరగనున్నాయని తెలిపారు.

ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ పరిశీలన

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 4 : మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వే వివరాలను మండల కేంద్రంలో ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను చేపట్టారు. బుధవారం ఎంపీడీవో నాగేంద్ర ఆన్‌లైన్ నమోదు పరిశీలించారు. దాదాపు ఆన్‌లైన్ పక్రియ పూర్తైందని రెండురోజుల్లో జిల్లా కేంద్రానికి సమాచారం పంపిస్తామన్నారు. ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేస్తామన్నారు. ఆయన మొట ఎంపీవో లింగమయ్య, ఆర్‌ఐ వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

మాజీ సీఎం రోశయ్య వర్ధంతి

వెల్దండ, డిసెంబర్ 3 : మండల కేంద్రంలో బుధవారం మాజీ సీఎం రోశయ్య వర్ధంతిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా.. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర విద్యా కమిటీ చైర్మన్ శ్యాంసుందర్, జిల్లాధ్యక్షుడు రామకృష్ణ , నాయకులు రోశయ్య చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వన్యప్రాణులను రక్షించడం మనందరి బాధ్యత

- *జిల్లా అటవీశాఖాధికారి రోహిత్ గోపిడి*
- *మన్ననూర్ లో ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ దినోత్సవం*

వన్యప్రాణుల సంరక్షణపై పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిల్లా అటవీశాఖాధికారి రోహిత్‌గోపిడి, ఎమ్మెల్యే వంశీకృష్ణ

అమ్రాబాద్, డిసెంబర్ 4 : అమ్రాబాద్ టైగర్ రిజర్వు పరిధిలో మండలంలోని మన్ననూర్‌లో అటవీశాఖ ఆధ్వర్యంలో వనమాలిక ఆవరణలో జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్‌గోపిడి అధ్యక్షతన ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వన్యప్రాణి సంరక్షణ బోర్డు సభ్యుడు ఎమ్మెల్యే వంశీకృష్ణ హాజరై మాట్లాడారు. నల్లమల ప్రాంతంలో వన్యప్రాణులను సంరక్షించడం మనందరి బాధ్యతన్నారు. ప్రజలు వన్యప్రాణులకు ఎలాంటి హానీ కలిగించకూడదని ఆయన కోరారు. అడవులసంరక్షణ ధ్యేయంగా ఐసీసీఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అటవీశాఖకు డోజర్‌సను పంపిణీ చేశామన్నారు. అదేవిధంగా అపోలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏటీఆర్‌కు ఏర్పాటు చేసిన అంబులెన్స్‌ను జెండాఊపి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం అటవీశాఖఆధ్వర్యంలో వనమాలిక ప్రాంగణంలో మహిళా స్వయంఉపాధి కోసం సంచుల తయారీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వన్యప్రాణుల దినోత్సవం

అచ్చంపేట రూరల్, డిసెంబర్ 4 : వన్యప్రాణుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని జెడ్పీఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. జీహెచ్‌ఎం గోపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులకు వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులను నల్లమలలో సఫారీ యాత్రకు క్షేత్రస్థాయి పర్యటనకు తీసుకవెళ్లి నల్లమల అందాలను వీక్షించారు. క్షేత్రస్థాయి పర్యటనలో అటవీ సంపద వన్య ప్రాణుల సంరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని అందులో భాగస్వాములు కావాలన్నారు. వన్యప్రాణులను ఎలారక్షించాలే అట బిబ్బందిచే సలహాలు, సూచనలు చేశారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అటవీ అధికారులు

సాంకేతిక కారణాలవల్ల రుణమాఫీలో ఆలస్యం

మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

- **మంత్రి జూపల్లి కృష్ణారావు**

కల్వకుర్తి, డిసెంబర్ 4 : ఇచ్చిన మాట ప్రకారం అర్హులందరికి రుణమాఫీ చేస్తామని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం కల్వకుర్తి మార్కెట్‌యార్డులో కల్వకుర్తి మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకార రోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మంత్రి జూపల్లి మాట్లాడుతూ సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ ప్రక్రియ ఆలస్యం జరిగిందని చెప్పారు. పంట రుణం ఉన్న అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం అంకిత భావంతో పని చేస్తుందని మంత్రి చెప్పారు. మార్కెట్ పాలకమండలి రైతులకు మేలు జరిగే నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు

15 రోజులకొకసారి పాల బిల్లులు చెల్లించాలి..

ప్రమాణ స్వీకార కార్యక్రమంలో భాగంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు విజయ్‌కుమార్‌రెడ్డితో పాటు మరి కొందరు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..ప్రభుత్వ రంగ సంస్థ అయిన విజయ్ డెయిరీకి పాలు పోస్తున్న పాడి రైతులకు 4 విడుతల పాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.ప్రతి 15 రోజులకు చెల్లించాల్సిన పాల బిల్లులు ఆలస్యం అవుతుండటంతో పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వాపోయారు.15 రోజులకు ఒకసారి పాల బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. అదే విధంగా రుణమాఫీ కోసం దాదాపు 50 శాతం రైతులు ఎదురుచూస్తున్నారని. గ్రామాలలో రైతులు తమకు రుణమాఫీ కాలేదని తమ దృష్టికి తీసుకువస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నాటికి 100 శాతం రుణమాఫీ చేయాలని వారు మంత్రిని కోరారు. లేని పక్షంలో గ్రామాల్లో ఇబ్బందులు తలెత్తు తాయని వారు సమావేశంలో అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నారాయణరెడ్డి, రాజేశ్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- **డీఈవో రమేశ్‌కుమార్**

ఉపాధ్యాయుల హాజరు రిజిష్టర్‌లను పరిశీలిస్తున్న డీఈవో

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 4 : పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని డీఈవో రమేశ్‌కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. డీఈవోగా బాధ్యతలు స్వీకరించిన తొలి రోజు కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో పర్యటించిన అనంతరం విద్యార్థుల ప్రతిభా పాటవాలను పరిశీలించారు. పదోతరగతిలో విద్యార్థులకు గణితశాస్త్రాన్ని బోధించి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థులకు పాఠ్యశాలను బోధించేటప్పుడు వారికి అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని అనధికారికంగా పాఠశాలకు గైర్హాజరైతే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు అర్థవంతంగా బోధన చేసి వందశాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం గతేడాది పదిఫలితాలు ఈ ఏడాది ఫలితాల పెంపునకు తీసుకుంటున్న చర్యలు విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిష్టర్‌లను పరిశీలించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అందించే మధ్యాహ్న భోజనం, స్టాక్ వివరాలు అడిగి తెలుసుకుని వారికి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ఆయనవెంట పాఠశాల హెచ్‌ఎం ప్రసూన, ఎంఈవో శంకర్‌నాయక్, పరీక్షల నిర్వహణాధికారి రాజశేఖర్ రావు, సిబ్బంది నాగేందర్ కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

డీఈవో బాధ్యతలు స్వీకరణ

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 4 : జిల్లా విద్యాశాఖ అధికారిగా రమేశ్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ బదావత్ సంతోష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం డీఈవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీఈవో కార్యాలయ ఏసీ రాజశేఖర్‌రావు, పర్యవేక్షకులు నాగేందర్, జిల్లా సైన్స్‌అధికారి రాజశేఖర్, సెక్టోరియల్ అధికారులు, పలువురు కార్యాలయ అధికారులు సిబ్బంది పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. రాజన్న సిరిసిల్ల జిల్లా డీఈవోగా పనిచేస్తూ రమేశ్‌కుమార్ బదిలీపై నాగర్‌కర్నూల్ జిల్లాకు డీఈవో బదిలీ అయ్యారు.

పోలీస్ పెట్రోల్‌బంకును ప్రారంభించిన ఎస్పీ

- **పాల్గొన్న కలెక్టర్, ఐవోఎల్ మేనేజర్**

పెట్రోల్‌బంకును ప్రారంభిస్తున్న ఎస్పీ ,కలెక్టర్

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబరు 4 : నాగర్‌కర్నూల్ జిల్లా పోలీసుల సంక్షేమానికి జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అవసరమైన నిధులను వనరులను సమకూరుస్తూ పెద్దపీట వేస్తున్నారని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ స్థలంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిర్మించిన పోలీస్ సంక్షేమ పెట్రోల్ బంకును బుధవారం జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, సికింద్రాబాద్ ఇండియన్ ఆయిల్‌కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ డీఎం సుదీప్త మిత్ర, అదనపు ఎస్పీలతో కలిసి నాగర్‌కర్నూల్ కలెక్టర్ సంతోష్, పోలీసులసంక్షేమ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ పోలీస్ సంక్షేమానికి కొద్దిమొత్తంలో మాత్రమే నిధులు మంజూరు కావడంతో జిల్లా పోలీస్ శాఖను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కొన్నివాణిజ్య నిర్మాణాలు చేపట్టి వచ్చిన ఆదాయాన్ని పోలీస్ సంక్షేమానికి అత్యవసర సమయాల్లో వినియోగించేందుకు అవసర వైద్య వనరులు, సదుపాయాలను కల్పించడంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ ఘనా ఘోత్ర అత్యంతకీలకమని కలెక్టర్ అన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ అనుమతులు తదితర వసతులను ఏర్పాటు చేసేందుకు అదనపు ఎస్పీ భరత్‌కుమార్ కృషి చేశారని అందుకు ఆయనను ప్రత్యేకంగా ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రామేశ్వర్, భరత్‌కుమార్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్‌సంస్థ ప్రతినిధులు, డీఎస్పీ లు, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

రివర్స్‌పంపింగ్‌లో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి

- **డివిజన్ ఇంజినీర్ శ్రీకుమార్‌గౌడ్**

మత్స్యకారులతో మాట్లాడుతున్న శ్రీకుమార్‌గౌడ్

దోమలపెంట, డిసెంబర్ 4 : శ్రీశైలం ఎడమగట్టు భూగర్భజల విద్యుత్ కేంద్రం ఆధ్వర్యంలో రివర్స్‌పంపింగ్ చేసే సమయంలో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని జెన్‌కో సేఫ్టీ డివిజన్ ఇంజినీర్ శ్రీకుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం జెన్‌కో కార్యాలయంలో పాతాళగంగా, లింగాలగట్టులో ఉన్న మత్స్యకారులతో వారు మాట్లాడుతూ.. ఎడమగట్టు భూగర్భ జలవిద్యుత్ కేంద్రం ఆధ్వర్యంలో రివర్స్ పంపింగ్ చేస్తున్నామన్నారు. దీంతో ఈ సమయంలో మోటర్ల ద్వారా నీటిని డ్యామ్ లోపలికి లాగడంవల్ల ఎగ్జిట్ వద్ద నీటిప్రవాహం ఎక్కువగా ఉంటుందని ఆ సమయంలో చేపలు పట్టడం, పడవలు నడపడం ప్రమాదకరమని తెలిపారు. కార్యక్రమంలో సేఫ్టీ ఏడీఈ రాము, మురళీమోహన్, ఫైర్ ఆఫీసర్ మల్లికార్జున్, మత్స్యకారుల ప్రతినిధి సుబ్బరాయుడు, జెన్‌కో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు

ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన

లింగాల, డిసెంబర్ 4 : మండలంలోని అంబట్‌పల్లిలో పబ్బతి ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం మూడురోజులపాటు నిర్వహించే విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైయ్యాయి. ఆలయ ఆవరణలో శివలింగం, నంది, సీతారాములు, శ్రీకృష్ణ విగ్రహాలు ప్రతిష్టాపన జరుగుతుందని సీతారామాంజనేయ సమితి సభ్యులు తెలిపారు. చివరిరోజు శుక్రవారం ఆయా విగ్రహాలను వేద మంత్రోచ్చరణల మధ్య ప్రతిష్టాపన చేస్తామని నిర్వహకులు తెలిపారు.

బాధిత కుటుంబానికి సాయం

వెల్దండ డిసెంబర్ 4 : మండలంలోని కేస్లీతండా జీపీ మూడుమిద్దెల తండాలో ఇస్లావత్ గోపాల్ ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ఉప్పలట్రస్ట్ సభ్యులు పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకుడు శంకర్‌నాయక్ ద్వారా రూ.3వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ భీమ్లానాయక్, లక్ష్మణ్‌నాయక్, శ్రీనూనాయక్ ఉన్నారు.

నిత్యాన్నదానానికి విరాళాలు

అచ్చంపేట రూరల్, డిసెంబర్ 4 : ఉమామహేశ్వరాలయంలో నిత్యాన్నదానానికి విరాళాల పరంపర కొనసాగుతుంది. అందులో భాగంగా బుధవారం కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పండితరావు నిత్యాన్నదానానికి రూ.25వేల విరాళాన్ని ఆలయ చైర్మన్ బీరం మాధవ రెడ్డికి అందజేశారు.



నిత్యాన్నదానానికి విరాళం అందజేస్తున్న భక్తులు

కాంగ్రెస్‌లో నిజమైన కార్యకర్తలకు అన్యాయం

- ఎమ్మెల్యే ఏకపక్ష వైఖరి సరికాదు..
- కాంగ్రెస్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు నరేశ్

మాట్లాడుతున్న నరేశ్

వెల్దండ, డిసెంబర్ 4 : కాంగ్రెస్‌లో నిజమైన, నిఖార్సయిన కార్యకర్తలకు తీరని అన్యాయం జరుగుతందని ఓబీసీ సెల్ మండలఅధ్యక్షుడు, సింగిల్‌విండో డైరెక్టర్ నరేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నరేశ్ మాట్లాడారు. కల్వకుర్తి ఎమ్మెల్యే ఒంటెద్దుపోకడలతో 10ఏండ్లుగా కాంగ్రెస్ బలోపేతానికి కేసులు అనుభవించి, రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసిన కార్యకర్తలను దూరంపెట్టి ఈ మధ్య కాలంలో పార్టీలోకి వచ్చిన వారికి పదవులు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రజలకు ఎలాంటి మెస్సేజ్ ఇద్దామని ఇలాంటి పనులు చేస్తున్నారని ప్రశ్నించారు. కల్వకుర్తి మార్కెట్ కమిటీని రద్దు చేసి పార్టీ కోసం పని చేసిన వారికి అందులో చోటు కల్పించాలన్నారు. ఎమ్మెల్యే పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యకర్తలకు జరిగిన అన్యాయం పై టీపీసీసీ అధ్యక్షుడికి ఫిర్యాదు చేస్తామన్నారు.

పశుసంపదను కాపాడుకుందాం

చొక్కన్నపల్లిలో పశువులకు చికిత్సలు చేస్తున్న డాక్టర్లు

వెల్దండ, డిసెంబర్ 4 : రోగాలబారి నుంచి పశుసంపదను కాపాడుకుందామని జిల్లా పశువైద్యాధికారి రమేశ్ అన్నారు. బుధవారం మండలంలోని చొక్కన్నపల్లి, బండోన్‌పల్లి, బర్కత్‌పల్లి గ్రామాల్లో పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం, పశువైద్య కళాశ